నగదు రహిత చెల్లింపులు ప్రారంభం

గోరంట్ల: గ్రామ పంచాయతీల్లో నగదు రహిత చెల్లింపుల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. శనివారం గోరంట్ల గ్రామ పంచాయతీ కేంద్రంలో జిల్లా పంచాయతీ అధికారి విజయకుమార్‌రెడ్డి నగదు రహిత చెల్లింపుల ప్రక్రియను ప్రాంభించారు. డీపీఓ మాట్లాడుతూ ఇకపై ప్రజలు గ్రామ పంచాయతీలకు చెల్లించాల్సిన ఇంటిపన్ను, వాటర్ ట్యాక్స్, ఇతర పన్ను ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. పంచాయతీ విస్తరణ అధికారి సుధాకర్, కార్యదర్శి బాబురావు, జూనియర్ సహాయకులు సాయిసంజయ్ నాయక్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళి

పెనుకొండ: పోలీస్ అమరవీరులకు పలువురు పట్టణ వాసులు శనివారం నివాళి అర్పించారు. స్థానిక మిట్టాంజనేయ స్వామి ఆలయం వద్ద పోలీస్ అమరవీరులకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంపు శ్రీనివాసులు, మానవ హక్కుల సంఘం నాయకులు రవూఫ్, పాలూరి కృష్ణమూర్తి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, నరసింహులు, రాజేష్‌ఖన్నా, చాంద్‌బాషా, మాజీ ఎంపీటీసీ నారాయణ, కోనాపురం పెద్దన్న పాల్గొన్నారు.

మడకశిర: పట్టణంలో శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల పార్కులో ఏర్పాటు చేసిన స్థూపం వద్ద పోలీసులు నివాళులర్పించారు. ఎస్‌ఐ లోకేష్, ఏఎస్‌ఐ క్రిష్టారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

గుడిబండ: స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురష్కరించుకుని ఎస్‌ఐ మునిప్రతాప్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఏఎస్‌ఐ చంద్రోఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

రొళ్ల: ఆవినకుంట తండా గ్రామానికి చెందిన మంజునాథ్‌నాయక్ అనే వ్యక్తి శనివారం అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్‌ఐ మధురామచంద్రుడు తెలిపారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు.

ఘనంగా దేవీ నవరాత్రులు

హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకికిటలాడుతున్నాయి.

సాక్షి నెట్‌వర్క్:



హిందూపురం: మధుగిరి మారెమ్మ ఆలయంలో బాల త్రిపుర సుందరి అలంకరణలో అమ్మవారు



పెనుకొండ మండలం చంద్రగిరిలో శ్రీగిరిశక్తి పీఠంలో లలిత త్రిపుర సుందరి



పావగడలో జ్యేష్ఠాదేవి అవతారంలో దుర్గాదేవి



లలితా త్రిపుర సుందరిగా రొద్దం రేణుక యల్లమ్మదేవి



లేపాక్షి: రాజరాజేశ్వరిదేవి అలంకరణలో దుర్గాదేవి



రొళ్ల మండలం రత్నగిరిలో లలితా త్రిపురసుందరిగా కొల్హాపురి మహాలక్ష్మీదేవి

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

హిందూపురం అర్బన్: ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్‌సీపీ నాయకులు వేణురెడ్డి, కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మధుమతిరెడ్డి అన్నారు. మండలంలోని చలివెందుల గ్రామంలో సర్పంచ్ ఉపేంద్రరెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ సంరద్భంగా పలువురికి కంటి వెలుగు కింద అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరేంద్రకుమార్, ఎంపీపీ రత్నమ్మ, జెడ్పీటీసీ నాగభూషణ్, వైస్ ఎంపీపీలు రఘునాథ్‌రెడ్డి, రామాంజనేయులు, మండల కన్వీనర్ రాము, నాయకులు దేవరాజు, శ్రీనివాసరెడ్డి, మహేంద్రరెడ్డి, గిరి, అమర్నాథ్‌రెడ్డి, బసిరెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: మండలంలోని శిరివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ రెడ్డిరమణమ్మ, మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, ఎంపీడీఓ నరసింహనాయుడు, తహసీల్దార్ బాబు, జెడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ నారాయణస్వామి, మండల అగ్రిబోర్డు చైర్మన్ ప్రభాకర్, వైద్యులు, నాయకులు పాల్గొన్నారు.



జగనన్న సురక్ష క్యాంపులో వ్యాధిగ్రస్తులకు కిట్లు అందిస్తున్న డీపీఓ తదితరులు

ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు

సోమందేపల్లి: మండలంలోని మాగేచెరువులో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. 400 మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగప్ప, వైద్యులు అనూష, జాహ్నవి, హరికుమార్, సాయి కులదీప్, సింగిల్ విండో చైర్మన్ కొల్లప్ప, సూపర్ వైజర్ రవీంద్ర పాల్గొన్నారు.

రొళ్ల: ఆవినకుంటలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు భారతి, సౌందర్య, బాలప్రణీత్‌రెడ్డి తదితరులు 318 మందికి పరీక్షలు చేసి మందులు అందించారు. రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నళిని, ఎంపీడీఓ ఆజాద్, ఎంఈఓ-1 మోహన్, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు మోతిరాంనాయక్, మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మడకశిరరూరల్: ఏఆర్ రొప్పం ఉన్నత పాఠశాలలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం జరిగింది. వైద్యులు రోగులకు పరీక్షలు చేసి మందులు అందించారు. సర్పంచ్ గీత, ఎంపీపీ కవిత, వైస్ ఎంపీపీ మూర్తి, జిల్లా ఎస్సీసెల్ కార్యదర్శి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

గోరంట్ల: ప్రజల ఆరోగ్య పరిరక్షణే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా పంచాయతీ అధికారి విజయకుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం మందలపల్లి కేజీబీవీ ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు. డీపీఓ విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో మందలపల్లి, కరావులపల్లి తండా సర్పంచులు, ప్రమీల, రమాదేవి, ఎంపీటీసీ నాగేనాయక్, ఎంపీడీఓ రఘునాథగుప్త, వైద్యాసిబ్బంది, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ముస్లిం, మైనార్టీలు ఉన్నత స్థాయికి ఎదగాలి

హిందూపురం టౌన్: ముస్లీం మైనార్టీ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఆర్‌ఎంఎస్ ఫంక్షన్ హాలులో జామియా మసీదు కమిటీ, జామియా సెంటర ఆధ్వర్యంలో దేశ, రాష్ట్ర స్థాయిలో వివిధ రంగాలలో టాప్ ర్యాంకులు సాధించిన మైనారిటీ విద్యార్థులకు ప్రతిభ అవార్డులు, సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జబీఉల్లా, జామియా మసీదు ముత్తవల్లి నూరుల్లా ఖాన్, అబూబకర్, సిద్దిక్ సెట్, ముతవల్లి మైమన్ మసీద్, ఆర్‌ఎంఎస్ షఫీ, తహసీల్దార్ హసీనా సుల్తానా, రిటైర్డ్ టీచర్ అక్బర్ షరీఫ్, వైఎస్సార్‌సీపీ ఏ బ్లాక్ కన్వీనర్ సీఎం సాధిక్, మార్కెట్ చాంద్ పాల్గొన్నారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి మెమొంటో అందజేస్తున్న దృశ్యం

ధనాపురం సర్పంచ్‌కు ఎమ్మెల్యే పరామర్శ

పరిగి: మండలంలోని శిరేకోళం సర్పంచ్ నీరుగంటి ప్రభాకర్ తల్లి నీరుగంటి సుబ్బమ్మ (59) అనారోగ్యంతో శనివారం మృతిచెందింది. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ధనాపురంలోని ప్రభాకర్ ఇంటికి చేరుకొని ప్రభాకర్ తల్లి సుబ్బమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం ప్రభాకర్‌ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి ప్రభాకర్, హొన్నంపల్లి, ఊటుకూరు సర్పంచులు మంజునాథరెడ్డి, దిలీప్, ఎంపీటీసీ సభ్యులు రాము, చంద్రారెడ్డి, రామాంజి, గంగాధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



సుబ్బమ్మ భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

బాల్య వివాహాలు అరికడదాం

మడకశిరరూరల్: బాల్యవివాహాలను అరికడదామని మడకశిర సీడీపీఓ నాగమల్లేశ్వరి పేర్కొన్నారు. శనివారం వైబీహళ్లి గ్రామంలో ఐసీడీఎస్, ఆర్డీటీ ఆధ్వర్యంలో మహిళా చట్టాలు, బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాలను ఆరికడదాం- బావి భారత ఆడబిడ్డలను పరిరక్షించుకుందామని ర్యాలీ చేపట్టారు. అనంతరం సీడీపీఓ మాట్లాడుతూ మహిళా చట్టాలు, బాల్యవివాహాలపై తల్లిదండ్రులు, మహిళలు అవగాహన పెంచుకోవాలన్నారు. బాల్య వివాహాలతో కలిగే అనర్థాలను వివరించారు. ఆర్డీటీ ఏటీఎల్ నాగసుదర్శన్‌రెడ్డి, సభ్యులు ఆదినారాయణ, బ్రహ్మణి, సూపర్‌వైజర్ లీలావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి: జడ్జి

పావగడ: వృద్ధులను నిర్లక్ష్యం చేయకుండా వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని స్థానిక జేఎంఎఫ్‌సీ సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎం ఎస్ హరిణి సూచించారు. తాలూకా లోని పొన్న సముద్ర గ్రామంలో శనివారం నిర్వహించిన సీనియర్ సిటిజన్ల దినోత్సవంలో ఆమె మాట్లాడారు. 60 ఏళ్ళ వయసు పై బడిన శారీరక ఆరోగ్యం కంటే మానసిక ఆరోగ్యం ఎంతో ప్రాముఖ్యమన్నారు. అనారోగ్యం బారినపడిన వృద్ధులకు సరైన చికిత్స అందించడం వారి పిల్లల బాధ్యత అని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శేషానందన్ మాట్లాడుతూ ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు వృద్ధులను బాధ పెట్టడం మాను కోవాలని తెలిపారు. సివిల్ న్యాయమూర్తి విస్మిత మూర్తి, బార్ అసోసియేషన్ కార్యదర్శి ప్రభాకరరెడ్డి, ఏపీపీ మంజునాథ్, ఈఓ జానకి రాం పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణం ప్రారంభం

మడకశిరరూరల్: మండలంలోని గొల్లపల్లి గ్రామంలో శనివారం సర్పంచు కరియన్న గ్రామపెద్దలతో కలిసి సీసీరోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిధులు రూ.4.5 లక్షలతో సీసీరోడ్డు పనులు చేపట్టినట్లు సర్పంచు తెలిపారు.

కోడిపల్లిలో పంటకోత ప్రయోగం

లేపాక్షి: మండలంలోని కోడిపల్లిలో వ్యవసాయ సహాయ సంచాలకుడు జీఎం అల్తాఫ్ అలీఖాన్ పర్యవేక్షణలో మొక్కజొన్న పంటకోత ప్రయోగం శనివారం నిర్వహించారు. గ్రామంలోని ఆదినారాయణరెడ్డి పొలంలో పంటకోత ప్రయోగం చేపట్టగా 5.170 కిలోల దిగుబడి వచ్చింది. ఏఏబీ సభ్యులు శంకర్, ఏఈఓ పుష్పలత, వీఎస్ఏ శ్రీనివాసులు, వీఏఏ రఘు, రైతులు పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తుల పంపిణీ

లేపాక్షి: లేపాక్షిలోని అన్నదాన సేవా ట్రస్టు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు శనివారం దుస్తులు పంపిణీ చేశారు. దసరా పండుగను పురష్కరించుకుని దుస్తులు పంపిణీ చేసినట్టు కమిటీ సభ్యులు అంజినరెడ్డి, రవీంద్ర, ఆనందరెడ్డి తదితరులు తెలిపారు.

కైవారం తాత నగర సంకీర్తనం

హిందూపురం టౌన్: మండలంలోని మిట్టమీదపల్లి బైలాంజనేయస్వామి ఆలయంలో శనివారం సకల దేవతా స్వరూపమైన గోమాత పూజ, శ్రీక్షేత్రం కైవారం తాత గురుపూజ, నగర సంకీర్తన రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గోమాత ను ఊరేగిస్తూ నగర సంకీర్తనలు చేసుకుంటూ, కైవారం తాతకు అభిషేకాలు నిర్వహించి పూజలు చేపట్టారు. సుమారు 20 గ్రామాల నుంచి భజన బృందాల సభ్యులు నగర సంకీర్తనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో యోగి నారాయణ సేవా సమితి అధ్యక్షుడు రవిశంకర్, మహేష్ కుమార్, ఆర్టీసీ జగదీష్, నాగరాజు, నారాయణప్ప, రాము, సూరన్న స్వామి, రాజప్ప స్వామి, గంగాధరప్పస్వామి పాల్గొన్నారు.

నేడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

రొద్దం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2000-2001 బ్యాచ్ పదోతరగతి విద్యార్థుల సమ్మేళనం ఉంటుందని పూర్వ విద్యార్థులు ఓ ప్రకటనలో తెలిపారు.

సంక్షిప్త సమాచారం

దసరా పండుగకు ముస్తాబు

పెనుకొండ రూరల్: పెనుకొండ కొండపై వెలసిన పురాతన కాళికామాత ఆలయంలో దసరా పండుగను పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. దసరా సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు అర్చకులు పరంధామయ్యస్వామి తెలిపారు.

జూదరుల అరెస్ట్

చిలమత్తూరు: మండలంలోని దేమకేతేపల్లి పంచాయతీ ఓబుళాపురం సమీపంలో ఐదుగురు జూదరులను శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ముందుగా అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించగా ఐదుగురు పేకాట రాయుళ్లను అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.17,750 నగదు, ఐదు సెల్‌ఫోన్లు సీజ్ చేశారు. నిందితులపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

రొద్దం: మండల సమీపంలో కర్ణాటక సరిహద్దు కొడిమడుగు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సానిపల్లికి చెందిన రైతు శ్రీరాములు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం రొద్దం నుంచి పావగడకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, పెనుకొండ వైపు వస్తున్న టాటాఏసీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దీంతో శ్రీరాములుకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం అతడిని బంధువులు బెంగళూరు తరలించారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

పెనుకొండ రూరల్: పెనుకొండ 44వ జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం ఐచర్ వాహనం కారును ఢీకొనింది. బెంగళూరు నుంచి విజయవాడకు బంతి పూలతో వెళ్తున్న ఐచర్ వాహనం, అమ్మవారిపల్లి వద్దకు రాగానే కారు అడ్డురావడంతో వేగాన్ని నియంత్రించబోయి అదుపుతప్పి కారును ఢీకొనగా వెనుకభాగం దెబ్బతినింది. కారు లో ప్రయాణిస్తున్న వారు సురక్షితంగా బయటపడ్డారు.

సెల్‌ఫోన్ మెకానిక్‌ల నిరసన

హిందూపురం అర్బన్: పట్టణంలోని ఒక ప్రముఖ సెల్‌ఫోన్ కంపెనీ షోరూంలో అనుమతి లేకున్నా మరమ్మతులు చేస్తూ మెకానిక్ వృత్తినే నమ్ముకున్న పేద యువకుల పొట్ట కొడుతున్నారని సెల్‌ఫోన్ మెకానిక్ యూనియన్ అధ్యక్షుడు ఇబ్రహీం ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు షోరూం ఎదుట ధర్నా నిర్వహించారు. వారికి మద్దతుగా సామాజిక సేవకుడు ఉమర్ ఫారూక్ , కమిటీ సభ్యులు వసీమ్, బదిరీనాథ్, మల్లి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. న్యాయం చేయాలని ర్యాలీగా వెళ్లి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఆలయ నిర్మాణానికి స్థల దానం



ఫళనినగర్ వాసులకు స్థలాన్ని చూపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు సుభాష్‌గాంధీ

హిందూపురం టౌన్: పట్టణంలోని పళనినగర్‌లో నూతన ఆలయ నిర్మాణం కోసం వైఎస్సార్‌సీపీ నాయకుడు సుభాష్ గాంధీ తన సొంత స్థలాన్ని దానం చేసి ఉదారత చాటుకున్నారు. ఫళనినగర్‌కు చెందిన కొంత మంది ఈశ్వర దేవాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని సుభాష్ గాంధీ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన నాలుగు సెంట్ల స్థలాన్ని వితరణ చేశారు. ఈ సందర్భంగా వారికి స్థలాన్ని చూపించారు. అనంతరం ఫళనీనగర్ వాసులు వైఎస్సార్‌సీపీ నాయకుడు సుభాష్ గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తమిళ్ శక్తి సేన నాగ సుబ్రహ్మణ్యం, కిశోర్, చిట్టి, కుమార్, నవీన్, మణి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక నటులతో టెలీఫిల్మ్ నిర్మాణం

గోరంట్ల: ఖగేంద్ర దర్శకత్వంలో గోరంట్లకు చెందిన రచయిత నరెద్దుల రాజారెడ్డి టెలిఫిల్మ్ నిర్మిస్తున్నారు. స్థానిక వినాయక దేవాలయంలో స్థానిక నటీనటులతో నిర్మించే టెలిఫిల్మ్ షూటింగ్‌ను సక్సెస్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ అంజన్‌రెడ్డి క్లాప్ కొట్టి ప్రారంభించారు. గోరంట్ల మండల పరిసర ప్రాంతాల్లో షూటింగ్ ప్రారంభించారు. కార్యక్రమంలో కెమెరామెన్ ప్రకాష్‌రెడ్డి, ఫొటోగ్రఫీ రాము, నటీనటులు వేణు, భగవాన్, సుధాకర్‌నాయక్, పల్లవి, నరేష్, కార్తీక్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.